# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేది : 24 అక్టోబర్, 2020.**

ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నిధుల్ని కేంద్రం నుండి రాబట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శివర్గం డిమాండు చేసింది. నేడు విజయవాడలో దడాల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశం క్రింది ప్రకటన విడుదల చేసింది.

రాష్ట్రప్రభుత్వం కొత్త ఇసుక పాలసీని ప్రకటించి పత్రికల్లో ప్రజల అభిప్రాయాలు కోరడం జరిగింది. రాష్ట్రంలో ఇసుక సరఫరా అస్తవ్యస్తంగాను, తీవ్రమైన కొరతను సృష్టించి అవినీతి జరిగేదిగాను ఉన్న నేపథ్యంలో ప్రజల నుండి అనేక విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం ఈ పరిస్థితులలో కొత్త ఇసుక పాలసీ అని రాష్ట్ర స్థాయిలో పెద్ద పెద్ద కాంట్రాక్టు సంస్థలకు లేదా అంతర్జాతీయ కాంట్రాక్టు కంపెనీలకు ఇసుక రీచ్‌లను, సరఫరాను అప్పజెప్పడానికి మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించింది. ఇప్పటికే ఇసుక ధరలు విపరీతంగా పెరిగి భవన నిర్మాణ పనులు భారమై భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి తీవ్ర సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ కాంట్రాక్టర్లకు లేదా రాష్ట్రంలోని భారీ కార్పొరేట్/కాంట్రాక్టు కంపెనీలకు ఇసుకను అప్పజెప్పడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తోంది. ఇప్పటికే పెరిగిన ధరల్లో ఇది మరింత పెరుగుదలకు, దోపిడీకి అవకాశమిస్తుంది. అందువలన ఇసుక ఉచితంగా ప్రజలకు అందించే గత విధానాన్నే అమలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము.

ప్రతిష్ఠాత్మకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ప్రత్యేకంగా పునరావాసం నత్తనడకన సాగుతోంది. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో పోలవరం జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో పేర్కొంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తిగా కేంద్రమే భరిస్తున్నట్లు పార్లమెంటులో విభజన సందర్భంగా కేంద్రప్రభుత్వం ప్రకటించింది. గత రాష్ట్రప్రభుత్వ కాలంలో గాని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గాని ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు నోచుకోలేదు. అలాగే పోలవరం ప్రాజెక్టుకు నిధులు లాంటివి ప్రతిష్టంభనలో పడ్డాయి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన 53 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి నిరాకరించి 2013 అంచనాల ప్రకారం కేవలం 20 వేల కోట్లు మాత్రమే ఇస్తానని ప్రకటించడం నమ్మకద్రోహమే. కేంద్రం మాట తప్పడాన్ని కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) తప్పు పడుతోంది. కేంద్ర ప్రాజెక్టుగా ప్రకటించి పూర్తి చేస్తామన్న వాగ్ధానాన్ని తిరస్కరించడమే. ఇంతటి ద్రోహానికి ఒడిగట్టిన కేంద్ర ప్రభుత్వం వైఖరియెడల రాష్ట్ర ప్రభుత్వం నిరసన తెలియజేయకపోవడం, తప్పు పట్టకపోవడం అత్యంత ఖండించదగిన అంశం. అఖిల పక్షం ద్వారా ప్రజల మద్దతు కూడగట్టి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను రాబట్టడానికి అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అన్ని పార్టీలు, సంస్థలు నిరసన తెలపాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి